# ★ సాయిబాబా సాక్షాత్తు పుండరీకాక్షుడు

• పెనుమర్తి కామేశ్వరరావు •

★

నేను కోర్టులో వాజ్యం ఓడిపోయినవార్త శ్రవోరంధ్రములవేసికొని, బరువెక్కిన నా శరీరాన్ని మోసికొని మా యింటికి చేరేసరికి అయిదు గంటల సాయంత్రమయింది। మా వాకిట్లో వాళ్ళందరిలోనుంచి యింట్లోకివెళ్ళి, హృదయభారంలో ముఖప్రక్షాళనోద్యుక్తుడనై, బావివద్దకు వెళ్లాను, అక్కడ నా భార్య దుఃఖిస్తూయుంది! నా భార్య మిక్కిలి చక్కనిచుక్క కావటంవలన ఆమె దుఃఖిస్తున్నప్పుడు మరీ అందంగా కనిపించింది నాకు. కాని, నా కప్పుడామె అందాన్ని తిలకిస్తూండాలని లేకపోవడం వలన—ఆమె దుఃఖకారణం తెలుసుకోవాలని ఆందోళన కలిగింది। ఆమెనడిగానుగాని యామె సమాధానం చెప్పలేదు. వాజ్యంలో నే నోడిపోయినసంగతి ఎవరివల్లనైనావిని ఏడుస్తున్నదేమో ననుకుని :

'పెధవవాజ్యం పోతేపోయింది : అందుకు నీవేడవడం దేనికి ?' అన్నాను, ఆమె నా ప్రశ్న వినిపించుకుని కళ్ళ నీళ్ళు తుడుచుకుని గద్గద కంఠంతో 'మీరు కేసులో ఓడిపోయినసంగతి నాకసలు తెలియదు. నే నందుకోసం ఏడవటం లేదు. మీరే కేసులోమటుకు గెలిచారుగనుక యిప్పుడీకేసు పోయిందని దిగులుపడతారు ?' అన్నది నూటి పోటీమాటలతో నా న్యాయవాద వృత్తిని ఎగతాళిచేస్తూ....।

'మరి దేనికీ నీ వేడవడం? ఏదైనా టెలిగ్రాం వచ్చిందా ? ఎవరైనాపోయారా యేమిటి ?' అన్నాను ఊహాజనితస్వాంతుడనై.

'ఇంకా అదే ఒకటి తక్కువైంది. మనకున్న మానసికాందోళనలు చాలక ।' అన్నది. తానెందు కేడుస్తున్నది తేల్చి చెప్పలేక.

'నేను త్వరగా వెళ్ళాలి. నీ ఏడుపుకు కారణ మేమిటో చెప్పు ?' అన్నాను.

'ఆ వాకిట్లో గుమిగూడిన పిల్లల్ని అడగండి తెలుస్తుంది!' అన్నదామె. బాగానేవుంది. వెక్కి వెక్కి ఏడుస్తున్న తానే చెప్పకూడదూ ? అంత చెప్పకూడని విషయమా అది ? మరి నేనెలా వినేది ఆ మహత్తరవిషయం ?

సబ్బుతో ముఖప్రక్షాళనానంతరం నేను కోటు విడిచి, క్లబ్బుకువెళ్లాలని పైన జరీ కండువా వేసికొని బైటికివచ్చి, నా భార్య ననవసరంగా దుఃఖసముద్రంలోముంచిన ఆ బాలకాధముల సమూహాన్ని సమీపించి :

'ఏమిరా వెధవాయలూ । ఏమిటిరాసంగతి ?' అన్నాను.

అందరూ ఏకకంఠంతో 'సాయిబాబా సాక్షాత్తూ పుండరీకాక్షుడు ।' అని పాడసాగారు । అందులో నాకెంతో భక్తిగోచరించింది : నేను కూడా సాయిబాబా భగవంతుడని నమ్మేవాళ్ళలో ఒకణ్ణి కావడంవలన, ఆ పిల్లలభ క్తికి మెచ్చుకుని 'సాయీబాబా సాక్షాత్తూ పుండరీకాక్షుడు ।' అని వాళ్ళతో గూడి పాడాను ఆ పాట విని నా భార్య బైటికి వచ్చి 'ఏమండోయ్ । ఇటురండి !' అన్నది.

నేను వెళ్ళి "ఏమే! ఎందుకు పిలిచావు" అన్నాను.

"అదుగో! ఆ పాటే! ఆ పాడేవాళ్ళందరినీ ఒలొక చెంపకాయవేసి అవతలికి తరిమి, మన అబ్బాయి, సాయిబాబాని యింట్లోకి తీసుకరండి! వాళ్ళు పాడేపాటలోని అర్థం మీకింకా స్ఫురించ లేదూ? మీ సాయిభక్తిలో మీకెందుకు స్ఫురించటం లేదండీ" అన్నది. నేనా సాయంత్రం కోర్టులో అపజయాన్నిపొందడంవలన మన సంతా ఆందోళనగావుంది. నా కాలోచనపోలేదు. ఆమె చెప్పినప్రకారం ముందందరిలో పెద్దవాణ్ణి ఒక్క దెబ్బకొట్టేసరికి తక్కిన పిల్లలంతా ఆ పాట పాడుతూ పారిపోయారు!

నా కుమారుణ్ణి తీసికొని నేను లోనికివెళ్ళి నా భార్యతో "ఇదుగో! పిల్లవాడు! వాళ్ళు పాడిన పాటవలన నీకేమర్థమయిందో చెప్పు" అన్నాను.

"మనదగ్గర పనిచేసి మానుకున్న పాత గుమాస్తా పేరేమిటి?" అన్నదామె.

"పుండరీకాక్షుడు! అయితేనేం? అతనికి యీ పాట పాడినవాళ్ళకూ ఏమిటి సంబంధం? ఈ పిల్లల్నిక్కడకతను పంపించాడంటావా నీవు?" అన్నాను అసందర్భంగా ఆందోళనతో.

"అదికాదండీ! 'సాయిబాబాసాక్షాత్తూ పుండరీ కాక్షుడు!' అని వాళ్ళు పాడారు. అందువల్ల ఎంత అపార్థం కల్పించారో చూడండి!" అన్నదామె.

"నీ తెలివి తెల్లవారిపోనూ. అమాయకులైన పిల్లలు సాయిబాబామీద భక్తివలన ఏవో పాడు కుంటుంటే, నీకిలాతోచిందికాని, అది వాళ్ళ ఉద్దేశ్యంకాదు! తెలిసిందా? మీ ఆడవాళ్ళ తెలివి తేటలిలాగే వుంటయి!" అన్నాను నేను. ఇక క్లబ్బుకు వెళదామని.

"మన అబ్బాయిపేరు సాయిబాబా, మన పాత గుమాస్తాపేరు పుండరీకాక్షుడు! ఇక ఊహించండి తెలుస్తుంది!" అన్నదామె.

"నా కిదివరకే తెలిసింది! నీవన్నీ తెలివి తక్కువ యూహలు!" అని నేను వెంటనే


# ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్స్చేంజిప్లేస్.
కలకత్తా.

●

చెల్లించిన మూలధనము :

రు. 2 కోట్లు

రిజర్వుఫండు :

రు. 40 లక్షలు

●

జి. డి. బిర్లా
చేర్మన్

బి. టి. ఠాకూర్
జనరల్ మేనేజరు

●

ఇండియా బర్మాలలోని ముఖ్యమైన అన్ని పట్టణములలోను నగరములలోను బ్రాంచీలు కలవు. ప్రపంచ మంతట ఏజన్సీ ఏర్పాట్లు చేయబడినవి.